

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

మంగళవారం,11 నవంబర్ 2025

8 పేజీలు










జిల్లా కలెక్టర్ షాన్మోహన్

## అన్నవరంలో భక్తుల నిలువు దోపిడీపై..

# జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశం

- సోమవారం పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసిన భక్తులు
- ఫిర్యాదు స్వీకరించిన అధికారులు తక్షణమే విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఆదేశం
- వ్రత పురోహితులు అదనపు వసూళ్ళ వల్ల భక్తులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని గ్రహించిన అధికారులు
- వ్రతాల వద్ద విలేకరులను వీడియోలు తీయనివ్వవద్దు : ఈవో సుబ్బారావు
- జాగ్రత్తగా వసూళ్ళు చేసుకోండి అని హామీ ఇచ్చింది ఎవరు?
- సిసి టివిలు, ఆడియో రికార్డర్‌లు ఉండగా బరితెగించి భక్తులను భయభ్రాంతులకు గురిచేస్తూ అక్రమ వసూళ్ళు చేయడం ఆందోళనకరం
- ఆలయ పరిపాలనాధికారి విధానాలపై భక్తుల్లో సందేహం...!
- ఆలయ కార్యనిర్వహణాధికారి జవాబుదారీ కాదా...!
- అర్చకులు, వ్రత పురోహితుల భక్తుల నిలువుదోపిడీకి ఈవో సుబ్బారావు చర్యలు ఉండవా...!
- లక్షల్లో అక్రమ వసూళ్ళకు నిత్యం పాల్పడుతున్న కొందరు వ్రత పురోహితులపై ఈవో సుబ్బారావు చర్యలు చేపట్టాలని భక్తులు డిమాండ్
- కలెక్టర్ కార్యాలయ అధికారుల విచారణతో అక్రమ వసూళ్ళు బయటపడక తప్పదు...!
- సూర్య కథనానికి ప్రజల్లో, భక్తుల్లో విశేష స్పందన.. కృతజ్ఞతల వెల్లువ



సూర్య

ఫలితం దక్కాలంటే..

ప్రముఖ దినపత్రిక సూర్య లో ప్రచురితమైన సంచలన కథనం

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో : అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి ఆలయం భక్తులకు అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రం.అటువంటి గొప్పక్షేత్రంలో కార్యనిర్వహణాధికారి బాధ్యతా రాహిత్యం వలన అర్చకులు, వ్రత పురోహితుల అక్రమ వసూళ్ళతో పవిత్రతకు, ప్రతిష్టతకు భంగం కలుగుతుందని భక్తులు ఆరోపిస్తున్నారు. అర్చకులు పళ్ళెం కలెక్షన్లు.. నిత్య కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన, వ్రతాల్లో బహిరంగంగా మైకుల్లో దానాలు ఇవ్వాలని చెబుతూ వ్రతపురోహితుల అక్రమ వసూళ్ళపై చట్టపరచర్యలకు సోమవారం రవికిరణ్ అనే భక్తుడు జిల్లాకలెక్టర్ షాన్మోహన్‌కి ఫిర్యాదుచేశాడు.భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని,వ్రతటిక్కెట్ల నుంచి 40శాతం కమీషన్‌గా ఆదాయం వస్తున్నా...ఈవసూళ్ళు చేయడం బరితెగించిన అరాచకంగా భక్తుడు ఫిర్యాదులో విన్నవించుకున్నాడు.దీనిపై విచారణకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తక్షణమే ఈ నెల ఆదివారం నిత్యకళ్యాణమండపంలో ఉదయం నుండి నిర్వహించిన బ్యాచ్‌లకు సంబంధించిన వివరాలు, వ్రత కథలు ఎవరు చెప్పారు అనే వివరాలను పేర్లతో పాటు వ్రతాల సిసి పుటేజీని, ఆడియో రికార్డులను తనిఖీచేసి...వాటి కాపీలు...అక్కడి సిబ్బంది వివరాలతో కూడిన నివేదిక తక్షణమే సమర్పించాలని ఆదేశించడంజరిగిందని సమాచారం.డొంక కదులుతుంది..ఇంటి దొంగలైన కొందరు వ్రత పురోహితులపై చర్యలపై వేచి చూద్దాం...

- మిగతా 2 లో..

## స్వయం ఉపాధి శిక్షణాంశాలతో.. గ్రామీణ నిరుద్యోగ యువత ఎదగాలి

**- జిల్లా కలెక్టర్ షాన్మోహన్**



**కాకినాడ రూరల్,మేజర్‌న్యూస్ :** గ్రామీణ నిరుద్యోగ యువత స్వయం ఉపాధి,శిక్షణాఅంశాలపై దృష్టిపెట్టడం ద్వారా భవిష్యత్తులో విజయ వంతమైన వ్యవస్థాపకులుగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. కాకినాడ రూరల్ మండలం అచ్చంపేట జంక్షన్ వద్ద యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రామీణ స్వయం ఉపాధి,శిక్షణాసంస్థను సోమవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. యూనియన్ బ్యాంకు ప్రతినిధులతో కలిసి రిబ్బన్‌కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు.వివిధ అంశాలపై శిక్షణ పొందేందుకు వచ్చిన మహిళలతో జిల్లా కలెక్టర్ ముచ్చటించి, వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. గ్రామీణ నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ ఇచ్చే లక్ష్యంతో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గ్రామీణ స్వయం

- తరువాయి 2లో..

## ‘ఇప్పుడు ఇంటి పన్నులు కట్టడం నిమిషాల్లోనే పని’

**-కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజల సౌలభ్యం కోసం ప్రభుత్వం రూపొందించిన “స్వర్ణ పంచాయతీ” ఆన్‌లైన్‌పోర్టల్ ద్వారా ఇంటి పన్నులు చెల్లించే సదుపాయాన్ని విస్తృతంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో “ఇంటి పన్ను చెల్లింపుల అవగాహన పోస్టర్” ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కొత్త విధానం ద్వారా కేవలం ఫోన్‌లో క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా ఇంటి పన్నులు సులభంగా చెల్లించవచ్చని, చెల్లించిన వెంటనే రశీదు ఫోన్‌లోనే అందుతుందని కలెక్టర్ తెలిపారు. ఇకపై గ్రామ కార్యాలయాలకు వెళ్లే అవసరం లేకుండా ప్రజలు సొంతంగా ఇంటి నుంచే పన్నులు చెల్లించే సౌకర్యం లభిస్తుందని ఆమెపేర్కొన్నారు. జిల్లాలో గత రెండు నెలల్లోనే రూ.73 లక్షల మేర పన్నులు

- తరువాయి 2లో..



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అయ్యన్న



**అనపర్తి, మేజర్ న్యూస్ :** కుతుకులూరు గ్రామంలో సొసైటీ నందు ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ముందుగా పెదపర్తి గ్రామంలోని శివాలయంలో నిర్వహిస్తున్న రుద్రయాగ – చండీయాగ – నవగ్రహ యాగ మహాకోటి బిల్వార్చన – కోటికుంకు మార్చన కార్యక్రమంలో పాల్గొన్ని,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కుతుకులూరు సొసైటీ నందు ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సభాపతి అయ్యన్నపాత్రుడు, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఆ కార్యక్రమం పూర్తయిన తరువాత ఒక కోటి అరవై లక్షల రూపాయలతో నిర్మించిన అనపర్తి – అర్తమూరు రోడ్ ను శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని, రైతుల దగ్గర నుండి ప్రతి గింజను ప్రభుత్వమే గిట్టుబాటు ధరకు కొనుగోలు చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాలకు కట్టుబడి పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## భార్యపై అనుమానంతో ఆమెను,బావమరిదిని, మామను కత్తితో నరికిన భర్త.. ముగ్గురి పరిస్థితి విషమం




**పాలకోడేరు,మేజర్‌న్యూస్** :భార్యపై అనుమానం పెంచుకున్న శాడిస్ట్ భర్త భార్యను, అడ్డు వచ్చినమామను, బావమరిది నీ తెగ నరికిన సంఘటన ఇది.పోలీసుల కథనం ప్రకారం పాలకోడేరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గొల్లలకోడేరు శివారు తుమ్మల గుంట పాలెంకు చెందిన కడలి సత్యనారాయణ తన కూతురు శ్రీ లక్ష్మీ ని 17 ఏళ్ల క్రితం అత్తిలి మండలం మంచిలిలికి చెందిన విరవల్లి రామచంద్రరావు ఇలియాస్ చందుకు ఇచ్చి వివాహం చేశారు..చందు తరచూ ఖత్తర్ వెళ్ళి వస్తూ ఉండేవాడు.ఈ నేపధ్యం లో భార్యపై అనుమానం పెంచుకున్నాడు. రెండు సార్లు పెద్దల్లో పెట్టీ పరిష్కారం చేసుకున్నారు అయితే మూడేళ్ల నుంచి ఎక్కువగా తిట్టడం.కొట్టడం చేస్తుండేవాడు. కూతురు మహేశ్వరి కి కత్తి చూపి మీ అమ్మను ఎలాగైనా చంపేస్తాను అని బెదిరిస్తుండటం తో ఆ విషయం తాత కడలి సత్యనారాయణకు చెప్పింది.దాంతో భయపడ్డ తాత కూతురు శ్రీలక్ష్మి నీ తన ఇంటికి తీసుకొచ్చాడు. ఈ మద్యలో పాలకోడేరు.అత్తిలి పోలీసులు చందుకు కౌన్సిలింగ్ కూడా ఇచ్చారు అయినా చందు లో ఏమాత్రం మార్పురాలేదు.ఈ నేపధ్యంలోఈ నెల 9వ తేదీ రాత్రి 8..9 గంటల మద్యలో చందు పెద్ద కత్తితో వచ్చి బయట వాకింగ్ చేస్తున్న భార్య శ్రీలక్ష్మి భుజంపై నరికాడు. అడ్డం వచ్చిన మామ సత్యనారాయణను, బావమరిది రాజేష్ ను కూడా ఇష్టం వచ్చినట్లు నరికాడు.చుట్టుపక్కల వారు వచ్చి ముగ్గుర్ని భీమవరం ప్రైవేట్ ఆసుపత్రిలో 108 అంబు లెన్స్‌లో చేర్పించి చికిత్స చేయిస్తున్నారు. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని ఎస్ఐ రవివర్మ తెలిపారు. మామ కడలి సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎడవల్లి విద్యార్థిని సంధ్యారాణి ఎంపిక

**కామవరపుకోట,మేజర్‌న్యూస్:** మండలంలోని తూర్పు ఎడవల్లి హైస్కూల్లో 9వ తరగతి విద్యార్థిని మరీదు సంధ్యారాణి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల వ్యాయమ ఉపాధ్యా యులు జి.రవి తెలిపారు. మరీదు ధర్మారావు కుమార్తె సంధ్యా రాణి గోపన్నపాలెంలో జరిగిన బాలికల కబడ్డీ సెలక్షన్స్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సంధ్యారాణి ఈ నెల 21 నుంచి కృష్ణా జిల్లా మచిలీపట్నంలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని రవి తెలిపారు. సంధ్యారాణిని పాఠశాల హెచ్ఎం అనంతలక్ష్మి కోటేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు.

## అన్నవరంలో భక్తుల నిలువుదోపిడీపై...జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశం







**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** ఫలితం దక్కాలంటే..అంటూ బెదిరింపులు, భక్తులను నిలువుదోపిడీకి గురి చేస్తూ వ్రత పురోహితుల దందా అనే కథనానికి విశేష స్పందన ప్రజలు, భక్తుల నుంచి వచ్చింది. ఈ స్పందన వివిధ రూపాల్లో వ్యక్తం చేస్తున్నారు. ఆన్‌లైన్‌లో కథనాన్ని పోస్ట్ చేసి దానికి ప్రజల నుంచి వ్యాఖ్యానాలు, వ్రత పురోహితులపై వారి దోపిడీపై తీవ్రంగా వస్తున్నాయి. కొందరు పాఠకులు, భక్తులు నేరుగా ఫోనులు చేసి తమ గొంతుకగా వారి కథనాన్ని ఇచ్చినందుకు అభినందించారు. వారి వద్ద ఉన్న వ్రత పురోహితుల అక్రమాల వీడియోలు పంపుతున్నారు. అలాగే కొందరు భక్తులు భయభ్రాంతులకు గురిచేసిన సంఘటనలు చెప్పుకొచ్చారు. ఈ కథనం సూర్య రాష్ట్ర పేజీలో కూడా ప్రచురితమైంది. దేవదాయశాఖ అధికారులు దీనిపై ఏ విధమైన చర్యలు తీసుకుంటారో చూద్దాం...

**సూర్య కథనంపై ఈవో సమావేశం...**జాతీయ తెలుగు దినపత్రిక సూర్యలో ప్రచురితమైన కథనంపై వ్రత పురోహితుల సంఘాల ప్రతినిధులతో సోమవారం అత్యంత రహస్యంగా ఈవో సుబ్బారావు సమావేశమయ్యారు. బయటవారినిలోనికి అనుమతించకుండా సమావేశం నిర్వహించారు. విలేకరులు డబ్బులు అడుగుతున్నారని... ఇవ్వకపోవడం వల్లే ఇలా రాస్తున్నారని సంఘం పెద్దలు చెప్పుకొచ్చారట...దానికి మీ ఇష్టం వచ్చినట్లు చేసుకోండి, విలేకరులు వీడియోలు తీస్తే ఈవో అనుమతి తీసుకోవాలని చెప్పండి.. అక్కడ ఉన్న పోలీసు కానిస్టేబుళ్ళతో చెప్పండి అని చెప్పడం జరిగిందట. ఇచ్చిపుచ్చుకోవడంపై కూడా చర్చించుకున్నారట. పర్యవేక్షణ పైపైనే జాగ్రత్తగా చేసుకోండి అంటూ సమావేశం ముగించినట్లు విశ్వసనీయ సమాచారం.

**ఈ నెల 9వ తేదీ ఆదివారం నిత్య కళ్యాణ మండపంలో నిర్వహించిన వ్రత బ్యాచ్‌లు సిసి ఫుటేజీ తనిఖీ చేయండి...**భక్తుల డబ్బులతో స్వామివారి ఆలయం నడపబడుతుంది. ఎంత బాగా భక్తులకు సౌకర్యాలు కల్పిస్తే అంత భక్తుల సంఖ్య పెరిగి ఆలయం అభివృద్ధి చెందుతుంది. ఆలయ పరిపాలనాధికారికి అనుభవం ముఖ్యం. సమగ్ర అవగాహన అవసరం. పత్రికలో ఇంత పెద్ద వార్తాకథనం వస్తే పట్టించుకోకుండా నాకు నేనే రాజు అనుకుంటే ఇది ప్రజాస్వామబద్ధం కాదు. తక్షణమే ఈ నెల 9వ తేదీ నిత్యకళ్యాణ మండపంలో జరిగిన కళ్యాణం, వ్రతాల సిసి ఫుటేజీని, ఆడియో రికార్డులను తనిఖీలు చేసి అక్కడ జరిగిన విషయంపై నివేదిక ఇవ్వాల్సిన అవసరం ఈవో సుబ్బారావుకి వుంది. ఇప్పటికే ఈవో సుబ్బారావుకి సూర్య ప్రతినిధి వీడియోలు పంపడం జరిగింది. అయినా సామాన్యంగా తీసుకొని భక్తుల నిలువుదోపిడీకి సహకరించడం భక్తుల పట్ల అమర్యాదగా ప్రవర్తించడమే...భక్తులకు జరుగుతున్న నిలువు దోపిడీపై మరింత మంది భక్తులు స్పందించి అదనపు వసూళ్లపై వ్రతపురోహితులు వెనక్కి తగ్గేవరకు వీడియోలు తీసి ... మార్పు వచ్చేవరకు భక్తులు స్పందిస్తూనే ఉంటారని ఆశిస్తూ... ఏం జరుగుతుందో వేచి చూద్దాం...

## స్వయం ఉపాధి శిక్షణాంశాలతో.. గ్రామీణ నిరుద్యోగ యువత ఎదగాలి

మొదటిపేజి తరువాయి

ఉపాధి, శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ శిక్షణ సంస్థ ఏర్పాటు చేయడంలో ప్రాంతీయ యూనియన్ బ్యాంకు కార్యాలయం చేసిన కృషిని జిల్లా కలెక్టర్ ఈసందర్భంగా అభినందించారు. గ్రామీణ నిరుద్యోగ యువతస్వయం ఉపాధని ఏర్పాటుచేసుకోవడం ద్వారా భవిష్యత్తులో విజయవంతమైన వ్యవస్థాపకులుగా మారేందుకు ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఆయన తెలిపారు.ఈస్వయం ఉపాధి, శిక్షణా కార్యక్రమంలో 19 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల వయసు కలిగిన గ్రామీణ స్త్రీ, పురుషులకు బ్యూటీ పార్లర్ మేనేజ్మెంట్, జ్యూట్ బ్యాగ్ తయారీ, మగ్గం పనులు, సీసీటీవీ కెమెరాల అమర్చడం, రిఫ్రిజిరేటర్, ఎయిర్ కండిషన్ రిపేర్, హౌస్ వైరింగ్, మొబైల్ రిపేరింగ్, హౌస్ ఆయా వంటి అంశాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన వారికి 2 సంవత్సరాల వరకు యూనియన్ బ్యాంకురుణాల మంజూరులో సహాయం చేస్తుందన్నార. గ్రామీణ నిరుద్యోగ యువత అందరూ ఈ స్వయం ఉపాధి, శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆదాయ మార్గాలను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలియజేశారు.అనంతరం నాబార్డ్ విజయవాడ ప్రాంతీయ కార్యాలయం స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమానికి మంజూరు చేసిన రూ.4.35 లక్షల గ్రాంట్ మంజూరు లేఖను నాబార్డు డీసీఎం వైఎస్. సోమినాయుడు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కు అందజేశారు.కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ బీజీఆర్. నాయుడు, జిల్లా లీడ్ బ్యాంకు అధికారి సీహెచ్ఎస్వీ. ప్రసాద్, రీజినల్ కార్యాలయ చీఫ్ మేనేజర్లు ఎస్.రవి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఇప్పుడు ఇంటి పన్నులు కట్టడం నిమిషాల్లోనే పని'

మొదటిపేజి తరువాయి

ఈ ఆన్‌లైన్ విధానం ద్వారా చెల్లించబడ్డాయని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ విధానం ద్వారా పన్నుల చెల్లింపులో పారదర్శకత, ఖచ్చితత్వం మరియు భద్రత పెరిగాయని ఆమె వివరించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ డిజిటల్ సేవలు ప్రజలకు సమయపాలనతో పాటు పారదర్శక పాలనకు దోహదం చేస్తున్నాయని చెప్పారు.ఇంటిపన్నుల చెల్లింపుల వివరాలు, చెల్లించిన మొత్తం, రశీదు అన్నీ ఆన్లైన్‌లో సులభంగా అందుబాటులో ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, జిల్లా పంచాయతీ అధికారి వి.శాంతమణి, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ అధికారి వి.శాంతమణి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇంటి పన్ను చెల్లింపుల విధానం వివరించారు. కలెక్టర్ కీర్తిచేకూరి పోస్టర్‌ను ఆవిష్కరించి, ప్రజలందరూఈకొత్త డిజిటల్ సదుపాయాన్ని వినియోగించు కోవాలని సూచించారు.ఇంటిపన్నులు చెల్లించడానికిలింక్ https://swarnapanchayat.apcfss.in. "మీట్యాక్స్–మీకుభరోసా"అనే నినాదంతో ప్రజలభాగస్వామ్యాన్ని పెంచాలని కలెక్టర్ కీర్తిచేకూరి పిలుపునిచ్చారు.

## ప్రజల భద్రతే ప్రాధాన్యత

**కాకినాడలో ఎస్పీ బిందు మాధవ్ తనిఖీలు**



**కాకినాడ మేజర్ న్యూస్:**ఢిల్లీలోని ఎర్రకోట మెట్రో స్టేషన్ వద్ద జరిగిన పేలుళ్ల నేపథ్యంలో, స్టేట్ హైలెట్ దృష్టిలో పెట్టుకుని భద్రతా పరంగా ముందస్తు జాగ్రత్త చర్యల భాగంగా కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందుమాధవ్ ఐపీఎస్ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని అప్రమత్త చర్యలు చేపట్టారు.

భద్రతా చర్యలు:కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపీఎస్ స్వయంగా పోలీసు సిబ్బందితో

కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్ మరియు కాకినాడ ఆర్టీసీ కాంప్లెక్స్ పరిసరాల్లో డాగ్ స్క్వాడ్, బాంబు డిటెక్షన్ అండ్ డిస్పోజల్ టీమ్స్‌తో వివరణాత్మక తనిఖీలు నిర్వహించారు. వెహికల్ చెకింగ్ కూడా విస్తృతంగా నిర్వహించారు.ప్రయాణికుల లగేజీలు, వేచిచోట్ల ఉన్న సామాన్లు, వాకింగ్ ఏరియాలపై ప్రత్యేక దృష్టితో తనిఖీలు చేపట్టారు.పబ్లిక్ ప్రదేశాల్లో అనుమానాస్పద వస్తువులు లేకుండా ఉన్నదీ లేదనీ సిబ్బంది జాగ్రత్తగా పరిశీలించారు.పరిశీలనలో పాల్గొన్న అధికారులు కాకినాడ ఎస్డిపిఓ ఏఎస్పి దేవరాజ్ మనీష్ పాటిల్ ఐపీఎస్,స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి కె.వి. సత్యనారాయణ సంబంధిత పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదిత్య మహిళా కళాశాల ప్రత్యేక సేవాశిబిరం






**– ప్రభుత్వ పథకాలు, గ్రామ అభివృద్ధిపై అవగాహన**

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** స్థానిక సాంబమూర్తినగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ ఆధ్వర్యంలో పనసపాడు గ్రామం, సామర్లకోట మండలంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరం మూడవ రోజుకు చేరుకుందని కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈకార్యక్రమంలో పనసపాడు గ్రామ సర్పంచ్ చీకట్ల వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ సేవా పథకం వాలంటీర్లను అభినందించారు. తదుపరి నాలుగు రోజులు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహించి గ్రామ అభివృద్ధికి సమైఖ్యతకు తోడ్పడాలని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వ పథకాలను వివరించి, పురప్రజలకు అవగాహన కల్పించే విషయాలపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న యస్.సత్యసూర్య, పొలిటికల్ సైన్స్ లెక్చరర్ మాట్లాడుతూ జల్‌జీవన్ యోజన ద్వారా ప్రతి ఒక్కరికి త్రాగునీరు అనే ప్రాథమిక హక్కును కల్పించి గవర్నమెంట్ తీసుకున్న చొరవను వివరించారు. ప్రజల మౌలిక వసతులు, సదుపాయలు తదితర అంశాలను ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎ.యన్. క్రాంతి కుమార్, ఖాదీ ఇండస్ట్రీస్ బోర్డ్ కాకినాడ నుండి పాల్గొన్నారు. ప్రస్తుతం ప్రజల ఆలోచన తీరు, స్వయం ప్రతి పత్తి సంఘాలు, జీవనోపాధి అవకాశాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

అలాగే సర్వీస్ ఉత్పత్తులు, తయారి ఉత్పత్తులు మధ్య వ్యత్యాసాన్ని వివరించి, బిజినెస్ ప్రారంభించడానికి అవసరమగు ఆదాయ మార్గాలను పథకాలను గ్రామ ప్రజలకు వివరించారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ ప్రత్యేక సేవా శిబిరం రెండవరోజు భాగంగా జరిగిన అవగాహన కార్యక్రమ సారాంశం, ఆవశ్యకతను తెలిపారు. ఇదే రోజు మధ్యాహ్నం పనసపాడు గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సలాది సూర్య కిరణ్ నిర్వహించిన కాలానుగుణ వ్యాధులపై అవగాహన కార్యక్రమంలో దాదాపు 70 మంది విద్యార్థుల వరకు లాభంపొందారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సి పాల్ జి.నాగశ్రీకాంత్,జాతీయ సేవాపథకం కార్య నిర్వహణా ధికారి పి.సురేఖ దేవి, ఫిజికల్ డైరెక్టర్‌యన్.సత్యవతి,పంచాయితీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ యన్.ముసలయ్య, కూటమినాయకులు జి.రాఘవ, పి.లక్ష్మణ్, గ్రామ ప్రజలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి స్క్వాష్ పోటీలకు శ్రీనగర్ ఆదిత్య విద్యార్థులు





కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ శ్రీనగర్ ఆదిత్య పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని బ్లెస్సీ షానోన్, 10వ తరగతి విద్యార్థిని రూపశ్రీ జాతీయ స్థాయి స్క్వాష్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ టి.రమేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరు ఇరువురు ఢిల్లీలో త్యాగరాజు స్టేడియంలో 2026 జనవరి 10 నుండి 15 వరకు జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శృతిరెడ్డి మాట్లాడుతూ తమ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడం ఆనందాన్నిచ్చిందన్నారు. జాతీయ స్థాయిలో కూడా విజయం సాధించి మన దేశ కీర్తికి శిఖరాయమనం చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఆదిత్యా విద్యాసంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, డైరెక్టర్ ఎన్.శృతిరెడ్డి, ప్రిన్సిపాల్ టి.రమేష్, వైస్ ప్రిన్సిపాల్ విజయ ఉమాపతి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# వన సమారాధనలో పాలుపుచుకున్న “జనసేన” నేతలు

**శంఖవరం,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మండలం తిరుమాలి గ్రామంలో కార్తీక మాసం వన సమారాధన కార్యక్రమాన్ని సోమవారం సంప్రదాయ బద్దంగా నిర్వహించారు. ఏలేశ్వరం జనసేన పార్టీ అధ్యక్షుడు కోలా వీరబాబు ప్రతీ సంవత్సరం స్థానికంగా వన సమారాధనను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఈ ఏడాది కూడా స్థానికంగా ఉన్న ఏలేరు కాల్వను ఆనుకుని ఉన్న తన పొలాల మధ్య తోటల్లోని ఉసిరి చెట్టుకు పూజలతో ప్రారంభించి వనసమారాధనను నిర్వహించారు. మండలంలోని ప్రజలకు, నియోజకవర్గంలోని జనసేన పార్టీ శ్రేణుల ఆత్మీయ బంధువులకు విందును ఏర్పాటు చేశారు. ఈయన ఆత్మీయ ఆహ్వానాన్ని అందుకున్న ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన పార్టీ పూర్వపు ఇంఛార్జి వరుపుల తమ్మయ్యబాబు, విజయవాడ ప్రాంతీయ డివిజన్ రైల్వే సంప్రదింపుల కమిటీ సభ్యులు గొర్లి నాగేశ్వరరావు, పూర్వపు తూర్పుగోదావరి జిల్లా టెలికాం అడ్వయిజరీ కమిటీ సభ్యులు మేకల కృష్ణ, జనసేన కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గం కమిటీ సభ్యులు గౌతు లక్ష్మి,నియోజకవర్గం జనసేన పార్టీ ఐటి కోఆర్డినేటర్ సత్యంశెట్టి రాజేష్, రావూరి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రశాంతంగా మత్స్యకార సహకార సంఘం ఎన్నికలు నిర్వహించాలి

**– సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి**



**అల్లవరం, మేజర్‌న్యూస్ :** బోడసకుర్రు గ్రామ పంచాయతీ పరిధిలో ఈ నెల 12వ తేదీన బుధవారం నిర్వహించు శ్రీ వెంకటేశ్వర శాండ్ క్వారీ బోట్స్ మెన్ మరియు మత్స్యకార సహకార సంఘం లి.నెం.సి.13, బోడసకుర్రు, అల్లవరం మండలం,ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలని బోడసకుర్రు సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి ఎన్నికల అధికారులను కోరినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. మత్స్యకార సహకార సంఘం 12.2.1976లో ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా సొసైటీ ఎన్నిక జరుగుతుందని కావున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసువారు, ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని సర్పంచ్ విజయలక్ష్మి కోరారు. సహకార సంఘ సభ్యులు అందరూ తమ అమూల్యమైన ఓటు హక్కును బ్యాలెట్ ద్వారా వినియోగించుకుని సొసైటీ డైరెక్టర్లను సొసైటీ అభివృద్ధి కృషి చేసేవారిని ఎన్నుకోవాలన్నారు.

# తాళాలు పగలగొట్టి చోరీ



**యూ.కొత్తపల్లి,మేజర్‌న్యూస్ :** యు కొత్తపల్లి మండలం గోర్స గ్రామంలో ఇంట్లో దొంగతనం జరిగింది. గ్రామానికి చెందిన ఓలేటి కామేష్ తన కుటుంబంతో హైదరాబాదులో ఉంటున్నారు. గోర్సలోని సొంత ఇంట్లో అతని తల్లి నివసిస్తున్నారు. 2రోజుల క్రితం ఆమె రాజమండ్రి వెళ్లారు. సోమవారం తాళాలు పగలగొట్టి ఉండటం గమనించిన స్థానికులు కామేశ్కు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. దీంతో ఆయన తన బంధువులను పంపించి చూడగా బంగారం 10 గ్రాములు, వెండి 20 తులాల ఆభరణాలు, నగదు సుమారు 20వేలక పైగా మాయమైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ రేపు బైక్ ర్యాలీ

**– రావులపాలెం పార్టీ ఆఫీస్ నుండి కొత్తపేట ఆర్డిఓ ఆఫీస్ వరకు**

**– భారీ ఎత్తున పాల్గొనాలని పార్టీ శ్రేణులకు ప్రజలకు విజ్ఞప్తి మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి**



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, మాజీ శాసన సభ్యులు, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ... నవంబర్ 12 బుధవారం ఉదయం 9 గంటలకు రావులపాలెం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం నుండి కొత్తపేట ఆర్డిఓ ఆఫీస్ వరకు బైక్ ర్యాలీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జగ్గిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ బైక్ ర్యాలీలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలందరూ పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

సూర్య www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# మాతా శిశు మరణాల బాధ్యులపై చర్యలకు డిమాండ్






**– ఐటీడీఏ ను ముట్టడించిన గిరిజనులు**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** గిరిజన ప్రాంతంలో మాతా శిశు మరణాలకు కారకులైన వారిపై క్రిమినల్ కేసులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయాన్ని సోమవారం గిరిజనులు ముట్టడించారు. బాధ్యులపై చర్యలు తీసుకోకుంటే రెండు వారాల్లో మరోసారి ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తామని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు కుంజ శ్రీను హెచ్చరించారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో మాతా శిశు మరణాలు అరికట్టాలని, గిరిజన మహిళ కోటం బాపనమ్మ మృతికి కారకులైన రంపచోడవరం ఏరియా ఆసుపత్రి వైద్యులపై క్రిమినల్ చర్యలు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయాన్ని ముట్టడించడం జరిగింది. అనంతరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు, మృతురాలు కోటం బాపనమ్మ కుటుంబ సభ్యులతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఇచ్చిన వినతి పత్రాన్ని, కుటుంబ సభ్యులు వ్యక్తిగతంగా ఇచ్చిన స్టేట్మెంట్‌ను స్వీకరించి మూడు రోజుల్లో నివేదిక తెప్పించి చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్టు ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను తెలియజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రంపచోడవరం ఏజెన్సీ డివిజన్‌లో ఆదివాసి ప్రాణాలు అంటే డాక్టర్లకు, అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు లెక్కలేకుండా పోతుందన్నారు. ఏరియా ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం కారణంగా వరుస మరణాలు సంభవిస్తున్నా చలించకపోవడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తంచేసారు. ఐటీడీఏ పిఓ తెలిపిన విధంగా చర్యలు తీసుకోకపోతే మరో రెండు వారాల్లో భారీ ఉద్యమాన్ని చేపడతామని ఆయన హెచ్చరించారు. కూటమి ప్రభుత్వానికి ఆదివాసీ ప్రాణాలు పట్ల చిత్తశుద్ధి లేదని, మాత శిశు మరణాలు వరుసగా సంభవిస్తున్నప్పటికీ ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం స్థానిక ఎమ్మెల్యే కనీసం ఆసుపత్రులు సందర్శించి ఎందుకు వరుస మరణాలు సంభవిస్తున్నాయో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించకపోవడం, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్యులపై సరైన చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు. గిరిజన మహిళ కోటం బాపనమ్మ, ఆమెకు పుట్టిన శిశువు మరణించడానికి 100 శాతం రంపచోడవరం ఏరియా ఆసుపత్రి సిబ్బంది, డాక్టర్ల నిర్లక్ష్యమే కారణమని, వారిపై క్రిమినల్ కేసులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని ఆయన హెచ్చరించారు. రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో వైద్యులు నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని వచ్చిన పేషెంట్లతో గానీ, గర్భిణీ స్త్రీలతో గానీ మంచిగా మెలగకుండా దురుసుగా ప్రవర్తించడం పరిపాటిగా మారిపోయిందన్నారు. అక్టోబర్ 19వ తేదీన డ్యూటీలో ఉన్న సిబ్బంది డాక్టర్లపై కేసులు నమోదు చేయాలన్నారు. ఆసుపత్రిలో గైనకాలజీ డాక్టర్లతో పాటు అన్ని విభాగాలకు చెందిన డాక్టర్లను పూర్తిగా నియమించాలని, డ్యూటీ లకు చుట్టపు చూపుగా వచ్చి వెళ్తున్న వైద్యులపై వేటు వేయాలని ఆయన డిమాండ్ చేసారు. 24 గంటలు డ్యూటీ సక్రమంగా చేసే విధంగా చర్యలు చేపట్టాలని, మాతా శిశు మరణాలు సంభవించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానిక ఉన్నతాధికారులు వారానికి రెండుసార్లు అయినా ఆసుపత్రిని పర్యవేక్షణ చేస్తూ ఉండాలని, పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పిఓకు అందజేసినట్లు ఆయన తెలియజేశారు. ఇకపై మాత శిశు మరణాలు శాతం జీరోకి తీసుకురావాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ పోరాటం చేస్తుందని, ఈ ఉద్యమంలో ప్రజలంతా భాగ్యస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో మృతురాలు కోటం బాపనమ్మ కుటుంబ సభ్యులు కోటం రాజన్న దొర, పొడియం అరుణకుమారి, కోసు దేవి, శ్రీదేవి, లలిత కుమారి, ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ ప్రధాన కార్యదర్శి చోడి ప్రదీప్ కుమార్ దొర, ఉపాధ్యక్షులు బొరగా ఎర్రమ్మ, కంగాల అబ్బాయి దొర, పీతా ప్రసాద్, ఏడుకొండలరావు దొర, కారు అరుణ కుమారి, కలుముల ప్రసాద్ దొర, ప్రజా సంఘాల నాయకులు ఐవి రమణ, ప్రజలు పాల్గొన్నారు.

# కోందుజాతి గిరిజన సమస్యలు పరిష్కరించాలి




**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** కోందుజాతి గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అడ్డతీగల మండలానికి చెందిన కోందుజాతి గిరిజనులు రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం వద్ద సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కొసిరెడ్డి గణేశ్వరరావు మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో చీకటిలో 15 సంవత్సరాలు నుండి నివసిస్తున్న కినపర్తి, చిన్నయ్యపాలెం కోందులను అధికారులు గుర్తించడం లేదన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో అడ్డతీగల, రాజవొమ్మంగి మండలాల రెవిన్యూ అధికారులు తీరుకు నిరసనగా రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసు వద్ద సిపిఐ ఎం ఎల్ ఆదివాసీ గిరిజన సంఘం ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అడ్డతీగల మండలం దొరమామిడి పంచాయతీ కినపర్తి గ్రామశివారు ఫారెస్ట్ లో, అలాగే రాజవొమ్మంగి మండలం జడ్డంగి పంచాయతీ చిన్నయ్య పాలెం అటవీ ప్రాంతంలో గత 15 సంవత్సరాల నుండి కోందుజాతి గిరిజనులు వలస వచ్చి నివసిస్తున్నారని, వారికి ఆధార్ కార్డులు ఉన్నప్పటికీ రేషన్ కార్డులు లేక గత 15 సంవత్సరాలు నుండి ప్రభుత్వ సబ్సిడీ బియ్యానికి గిరిజనులు నోచుకోలేదన్నారు. ఈ రెండు గ్రామాల్లో సుమారు 21 కుటుంబాలలో 100 మంది జనాభాతో కోందుజాతి గిరిజనులు ఉన్నారన్నారు. పి.టి.జి.మైగ్రేషన్ ఉన్నప్పటికీ కుల సర్టిఫికెట్లు ఇవ్వడానికి అడ్డతీగల రాజవొమ్మంగి మండలాల తాసిల్దార్లు తిరస్కరించడం విచారకరమన్నారు. అక్కడ నివసిస్తున్న 100 మంది జనాభా కరెంటు లేకపోవడంతో చీకట్లో ఇంట్లోకి వస్తున్న పాముల భయంతో భయం భయంగా జీవనం సాగిస్తున్నారన్నారు. గిరిజన అభివృద్ధి అధికారి అయిన ఐటీడీఏ పిఓ ద్వారా కనీసం సోలార్ లైట్లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసారు. పి టి జి. మైగ్రేషన్ ఉన్నందున ఎస్టీ కుల సర్టిఫికెట్స్ ఇవ్వాలని, 15 సంవత్సరాల నుండి రేషన్ కార్డులు లేక కోటా బియ్యానికి నోచుకోకుండా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం డివిజన్ నాయకుడు సోమల కుశల, కిలపర్తి గ్రామ కోందు గిరిజనులు డిప్పల చిన్నబ్బాయి, మర్రి రాంబాబు, చిక్కుడు సీతమ్మ, చిక్కుడు సీతమ్మ, కాకర అప్పారావు, కాకర అచ్చిరాజు కూడే రాఘవ, లవకుశలు, పడాల తాతాలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యక్రమాలలో గుర్తింపు పొందిన పాత్రికేయులనే అనుమతించాలి

**– లేని వ్యక్తుల ప్రమేయం నివారించాలని కలెక్టరుకు వినతి**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ కార్యక్రమాలు, సమావేశాలలో గుర్తింపు పొందిన పాత్రికేయులనే అనుమతించాలని కాకినాడ సిటీ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు రెడ్డిపల్లి రాజేష్ కోరారు. అనధికార వ్యక్తుల తాకిడి అధికంగా ఉండడంతో ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రచార ప్రసార సంస్థలకు చెందిన పాత్రికేయుల విధులకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోందని వీరిని నివారించేందుకు తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ జిల్లా కలెక్టరు షన్మోహన్‌కు వినతిపత్రం అందజేశారు. సోషల్ మీడియా, ప్రజాప్రతినిధులకు చెందిన అనుయాయులు పిలవని పేరంటంగా విచ్చేస్తూ తమ విధులకు ఆటంకంగా మారారని అన్నారు. వార్తలు సేకరణలో ఇబ్బందులు ఎదురౌతున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సమాచార శాఖ అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పంది ంచి పరిశీలిస్తానని హామీ ఇచ్చారని రాజేష్ తెలిపారు. కార్యక్రమంలో గోపి ఆకెళ్ళ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


## బాలికలు లక్ష్యంతో ఉన్నత స్థాయికి చేరుకోవాలి

**– జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ మురళీ**




**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** గిరిజన బాలికలు ఉన్నత చదువులు అభ్యసించి, ఒక లక్ష్యంతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని రంపచోడవరం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ యం. మురళీ గంగాధరరావు అన్నారు. నవంబర్ 10వ తేదీన నేషనల్ లీగల్ సర్వీసెస్ డే సందర్భంగా రంపచోడవరం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ మురళీ గంగాధరరావు ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా బాలికలకు బాల్య వివాహాల చట్టాలు, బాల కార్మిక చట్టాలు, పోక్సో చట్టం, గుడ్ టచ్ బాడ్ టచ్ పైన అవగాహన కల్పించారు. అలాగే విద్యా హక్కుల చట్టలు, వివిద రాజ్యాంగ హక్కుల గురించి బాలికలకు అర్ధమయ్యేలా వివరించారు. ఆశ్రమ పాఠశాలలో మెజిస్ట్రేట్ మురళీ గంగాధరరావు విద్యార్థులతో మాట్లాడుతూ హాస్టల్‌లో విద్యార్థుల ఇబ్బందులు, అవసరాలు తెలుసుకున్నారు. పాఠశాలలో తరగతి గదులు, హాస్టల్‌గదులు పరిశుభ్రత, విద్యార్థులకు సరఫరా చేసే ఆహారం విషయంలో శ్రద్ధ చూపించాలని సిబ్బందికి సూచించారు. అలాగే విద్యార్థుల భవిష్యత్తు, ఆరోగ్యం, చదువు పై శ్రద్ధ వహించాలన్నారు. బాలికలు వారి జీవితాలకు ఇప్పటినుండే పునాది వేసుకోవాలని, మహిళలు ఇప్పుడు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, దానికోసం కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన అధ్యాపకురాలు యమ్.ఝూన్సీ రాణి, టీచర్లు పాల్గొన్నారు.

## గరల్స్ హైస్కూల్‌కు 8 సిసి కెమెరాలు



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో స్థానిక పద్మనాభ కాలనీలో గల ప్రభుత్వ బాలికల హైస్కూల్‌కు పెద్దాపురం పట్టణానికి చెందిన ఐడిబిఐ బ్యాంక్ వారి ఆర్థిక సహాయంతో 8 సిసి కెమెరాలతో పాటు దానికి సంబంధించిన స్క్రీన్, కంప్యూటర్ సిస్టమ్, టేబుల్స్, ఛైర్స్ ( సుమారు 1.5 లక్షల విలువ గల) పరికరాలు సమకూర్చినట్లు హైస్కూల్ ప్రధానోపాధ్యా యులు బి.జె.రవీంద్ర తెలిపారు. త్వరలో బ్యాంక్ వారి సహకారం మరియు విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాలతో స్కూల్ ప్రాంగణ ంలో సిసి కెమెరాలు అమర్చడం జరుగుతుందని, ప్రధానోపా ధ్యాయులు రవీంద్ర తెలిపారు.

# ఐటీడీఏ గ్రీవెన్స్‌లో సమస్యలపై వినతులు



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం ఐటిడిఏ సమావేశం హాలులో వివిధ శాఖల అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్, రంపచోడవరం రెవిన్యూ డివిజనల్ అధికారి పి.అంబేద్కర్, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ.శ్రీనివాసరావు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఈ వారం వివిధ సమస్యలపై సుమారు 90 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను పిఓ ఆదేశించారు. వై.రామవరం మండలం ఎగువ ప్రాంతంలోని గుర్తేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పూర్తిస్థాయి వైద్య సేవల కొరకు నర్సులను నియమించాలని, సీసీ కెమెరాలు, ఫైబర్ నెట్ సౌకర్యం పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని పీసా కమిటీ ఉపాధ్యక్షులు గొర్లె చిరంజీవి దరఖాస్తు సమర్పించారు. దేవీపట్నం మండలం చిన్న రమణయ్యపేట పంచాయతీని వేరే పంచాయతీలో కలుప వద్దని ఎంపీపీ కుంజ మురళి, జడ్పిటిసి సభ్యురాలు ఎం.సత్యవేణి సర్పంచ్ ఎం.దుర్గా, పీసా కమిటీ ఉపాధ్యక్షులు ఎం.వీరబాబు, కె.వెంకటరమణ దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం గ్రామంలో ఇంటి ప్రహరీ గోడ సమస్య పరిష్కరించాలని రంపచోడవరం గ్రామానికి చెందిన చిన్నం హేమన్ ప్రసాద్ దరఖాస్తు సమర్పించారు. దేవీపట్నం మండలం పాముగండి పంచాయతీలో దొనలంక గ్రామం నుండి పెద్ద నూతులు గ్రామం వరకు, అదేవిధంగా దొనలంక నుండి సిహెచ్ గంగవరం మీదుగా పెద్ద నూతులు గ్రామ వరకు సుమారు 10 కిలోమీటర్లు రోడ్డు ఏర్పాటు చేయాలని సర్పంచ్ కోట్ల శివారెడ్డి, కుండ్ల చిన్నబ్బాయి రెడ్డి, కోట్ల గోపిరెడ్డి రెడ్డి కోరారు. ఇంకా అనేక సమస్యలపై ప్రజలు వినతులు సమర్పించారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, డిఎల్‌డిఓ కె.కోటేశ్వరరావు, అడిషనల్ డిఎం అండ్ ఓ డాక్టర్ సరిత, ఉపాధి హామీ పథకం ఏపిడి శ్రీనివాస్ విశ్వనాథ్, ఎడీ ఏలు కె.సావిత్రి, రామ్మోహన్, పిఏఓ ఎల్. రాంబాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సుబ్బయ్య, రవికుమార్, ఎంపీడీవో ఆఫీస్ ఏవో పి.జయంతి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పి.వెంకటరమణ, మల్లికార్జునరావు, సుబ్బయ్య, భవానీ, రమేష్, ఏఎంఓ విజయభాస్కర్, జిల్లా మలేరియా అధికారిణి జ్ఞానశ్రీ, పశుసంవర్ధక వైద్యాధికారిణి డాక్టర్ గోపిక, డాక్టర్ కేథరిన్, వెలుగు ఏపిడి దేగలయ్య, డిప్యూటీ తహసిల్దార్లు స్వామి, శ్రీధర్, సునీత, సహాయ గిరిజన సంక్షేమ శాఖ అధికారి జి.తులసీదాస్, సూపరింటెండెంట్ బి.కిషోర్, సబ్ రిజిస్టర్ ఉపేంద్ర, పీఎంయు అధికారిని చంద్రకళ పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను పరిశీలించిన ఇన్‌చార్జి కమిషనర్ సుధాకర్

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ నగరంలోని మహాలక్ష్మీనగర్, మేకల కబేళా, ముత్తానగర్ ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులను నగరపాలక సంస్థ ఇన్‌చార్జీ కమిషనర్ కె.టి.సుధాకర్ సోమవారం విస్తృతంగా పరిశీలించారు. ఈ పర్యటన సందర్భంగా రోడ్లపై చెత్త పేరుకుపోవడం, డ్రైనేజీలు నిండిపోవడం, మురికినీరు రోడ్లపైకి రావడం వంటి సమస్యలను గమనించి, సంబంధిత అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. త్రాగునీటి నాణ్యతను కూడా ఇంచార్జ్ కమిషనర్ పరిశీలించి, క్లోరిన్ శాతం అధికంగా ఉన్నట్లు గుర్తించారు. అనంతరం అన్నమ్మగాటి సెంటర్ ప్రాంతంలోని అన్న క్యాంటీన్‌ను సందర్శించి, అక్కడ అల్పాహారానికి విచ్చేసిన ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జీ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు చెత్తను రోడ్డు మీద వేయకుండా, పారిశుద్ధ్య కార్మికుల చేతిలోనే అందించాలని సూచించారు.నగరశుభ్రతలో ప్రతిపౌరుడు బాధ్యతతో వ్యవహరించి కార్పొరేషన్‌కు సహకరించాలని ఆయన కోరారు. ఈ



పరిశీలనలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీ చరణ్, వాటర్ వర్క్స్ డి.ఇ. లక్ష్మీనారాయణ, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వై.ఎస్.ఆర్. రెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడలో ఘనంగా కాపు ఉద్యోగుల కార్తీక వన సమారాధన





**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడలోని తిమ్మాపురం గ్రామ పంచాయితీ రోడ్ చివరిలో గల మామిడి తోటలో కాకినాడ జిల్లాలోని వివిధ డిపార్ట్మెంట్స్‌లో పనిచేస్తున్న కాపు ఉద్యోగులతో గార్డెన్ పార్టీ ఘనంగా జరిగిందని కాపు ఉద్యోగ సేవాసమితి కాకినాడ జిల్లా అధ్యక్షులు బొజ్జా శ్రీనివాస్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లాలో వివిధ డిపార్ట్ మెంట్లలో పనిచేస్తున్న కాపు ఉద్యోగులు 500 మంది పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో మెగా డీఎస్సీ-2025లో ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎంపికైన 66 మంది యువతి యువకులను సత్కరించారు.

కాపు ఉద్యోగులు వారి ప్రభుత్వ శాఖలచే ఉత్తమ సేవా పురస్కారాలు పొందిన 20 మంది వార్డు గ్రహీతలకు సన్మానాలు చేశారు. పరిచయ కార్యక్రమంతో మొదలైన గార్డెన్ పార్టీ ఆటల పోటీలు సన్మానాలు సత్కారాలతో ముగిసింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సివిల్స్ సప్లై చైర్మన్ తోట సుధీర్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, పి.ఆర్. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జ్యోతుల రాంబాబు, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ జీఎస్టి విశాఖపట్నం ఉలవకాయల నూకరాజు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కన్స్ట్రక్షన్ జి.వి.ఎల్.శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ ఎన్.ఉదయ భాస్కర్, మాజీ సోషల్ వెల్ఫేర్ రాష్ట్ర అధికారి వెల్లపు చక్రధర్, ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ ఏనుగుల చైతన్య మురళి, కాపు ఉద్యోగ సేవాసమితి ప్రధాన కార్యదర్శి బావిశెట్టి లక్ష్మీనారాయణ, ఆర్థిక కార్యదర్శి నున్న వీర వెంకట సత్యనారాయణ రావు, ఉపాధ్యక్షురాలు తుమ్మల రామలక్ష్మి, తాడాల సూర్యనారాయణ, సహాయ కార్యదర్శి దొడ్డిపట్ల బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 5 అర్జీలు




**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 5 అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ కార్యాలయ ఏఓ మాధవరావు తెలిపారు.ఈఅర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీఓ కార్యాలయ ఏఓ మాధవరావు సంబంధిత అధికారులను సూచించారు. ఈకార్యక్రమంలో డిఎల్‌పిఓ కార్యాలయ ఏఓ మైథిలి, హౌసింగ్ ఏఇ రవిశంకర్, మున్సిపల్ సిబ్బంది ప్రసాద్, సహకార శాఖ అధికారి ప్రసాద్, ఏ.ఎస్.డబ్లూఓవాణి, ఇరిగేషన్ ఏఇ కుమార్, హెచ్‌డబ్లూఓ శ్రీవల్లి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌రమణమ్మ, డివిజన్‌లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు,డిటి భానుకుమార్, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

### వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటించాలి
**- సిఐ గౌరీ శంకర్**
**- రికార్డులు సక్రమంగా లేకపోతే**
**మోటార్ వెహికల్ చట్టం ప్రకారం చర్యలు - ఎస్ఐ చినబాబు**





**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ గౌరీశంకర్ హెచ్చరించారు.అలానే వాహన దారులు రికార్డులు సక్రమంగా లేకుంటే మోటార్ వెహికల్ చట్టంప్రకారం జరిమానా విధించడం జరుగుతుందని ఎస్సై చినబాబు తెలిపారు.రాజవొమ్మంగి సర్కిల్ ఇన్స్పెక్టర్ గౌరీశంకర్ ఆధ్వర్యంలో జడ్డంగి పోలీస్ స్టేషన్ ఎస్ఐ చినబాబు పర్యవేక్షణలో జడ్డంగి చెక్‌పోస్ట్ వద్ద సోమవారంవాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులు రహదారి భద్రతా నియమాలను పాటించకపోవడం గమనించడం జరిగింది.అలాగే, వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలు, హెల్మెట్ వినియోగం, డ్రైవింగ్ లైసెన్స్ మరియు వాహన పత్రాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనం నడపడం, అతి వేగంగా డ్రైవ్ చేయడం వంటి చర్యలు ప్రాణాపాయానికి దారితీస్తాయని సీఐగౌరీ శంకర్, ఎస్ఐ శనబాబులు హెచ్చరించారు. సురక్షిత ప్రయాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని, రహదారి భద్రతా నిబంధనలు కచ్చితంగా పాటించాలని తెలిపారు.

### రాజవొమ్మంగిలో అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం





**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన రాజవొమ్మం గిలో అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహి ంచారు. సోమవారంరాష్ట్ర అటవీ అమరవీరుల సం స్మరణ దినోత్సవం సందర్భ ంగా రాజవొమ్మంగి రేంజ్ కార్యాలయం వద్ద రేంజ్ అధికారి ఉషా రాణి ఆధ్వర్యంలో అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి రెండు నిమిషాల పాటు మౌనం పాటిం చారు. అనంతరం రేంజ్ కార్యాలయం నుండి అల్లూరు జంక్షన్ వరకు ఫారెస్ట్ అధికారులు ర్యాలీ నిర్వహించారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అటవీ అమరవీరులకు జోహార్ జోహార్ అంటూ నినబించారు. అనంతరం అల్లూరు జంక్షన్ వద్ద రేంజ్ అధికారి ఉషారాణి మాట్లాడుతూ అటవీ సంపదను, వన్య ప్రాణిని,ప్రకృతిని కాపాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ అమరవీరుల సేవలు ప్రజలు మరువలేరన్నారు. ఈ సందర్భంగా వారి సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ లు, ఎఫ్బి ఓలు, ఏబీవోలు, కార్యాలయ సిబ్బంది, బిఎస్ క్యాంప్ సిబ్బంది ఉన్నారు.

# నిలిచిపోయిన కొత్త బాలికా సంరక్షణ పథకం చెల్లింపులు

- కాళ్ళు అరిగేలా ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న బాలికల తల్లులు
- రాష్ట్ర విభజన తర్వాత చెల్లింపులకు బ్రేక్
- సిడిపిఓ ఆశా రోహిణి



**పెరవలి,మేజర్‌న్యూస్ :** ఆడపిల్లల తల్లిదండ్రులకు ప్రభుత్వ పరంగా భరోసా కల్పించే లక్ష్యంతో 2005 వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకమే కొత్త బాలిక సంరక్షణ పథకం. భీమా ఆధారిత కొత్త బాలికా సంరక్షణ పథకం 2023లోనే గడువు ముగిసినప్పటికి బాండు పేపర్ల లో పేర్కొన్న ప్రకారం లబ్ధిదారులకు డబ్బులు రావడం లేదు. ఎల్ఐసి సంస్థ పి అండ్ జి ఎస్ సంస్థలు సంయుక్తంగా ఈ పథకాన్ని అమలు చేశాయి. బాలికా విద్యని ప్రోత్సహించాలి అనే .. లక్ష్యంతో కుటుంబంలో ఒకరే ఆడపిల్లలు ఉంటే 20 ఏళ్లు నిండిన వెంటనే లక్ష చెల్లించాల్సి ఉంటుంది. ఇద్దరు ఆడపిల్లలు ఉంటే ఒక్కొక్కరికి 30 వేల చొప్పున బాండ్ జారీ చేశారు మెచ్యూరిటీ తేదీ నాటికి 60 వేల చొప్పున దీని ప్రకారం ఇవ్వాల్సి ఉంది 9వ తరగతి నుండి ఇంటర్ పూర్తయ్య దాకా ఏటా 1200 రూపాయలు ఉపకార వేతనం చెల్లించాల్సి ఉంటుంది. బాల్య వివాహాలు అరికట్టేందుకు ఆడపిల్లలను చదివించాలని లక్ష్యంతో ఈ పథకాన్ని అమలులోకి తెచ్చారు. 2005 నుండి 2013 వరకు ఈ పథకం అమలులో ఉండగా రాష్ట్ర విభజన తర్వాత చెల్లింపులకు బ్రేక్ పడింది. నిజానికి ఎల్ఐసి సంస్థ జారీ చేసిన ఈ బాండ్ పేపర్ల లో ఆంధ్రప్రదేశ్ అని ఉండటం రాష్ట్ర విభజన తర్వాత సరైన చెల్లింపులు కు నోచుకోలేదు. జిల్లాలో మెచ్యూరిటీ తేదీ గడువు తీరినప్పటికి సర్కార్ సాయం అందడం లేదని బాధితులు వాపోతున్నారు. బాలికల తల్లిదండ్రులు ఈ బాండ్ పేపర్లు పట్టుకుని ఎల్ఐసి ఆఫీసులకు, అంగన్వాడి కేంద్రాలకు, ఎంపీడీవో ఆఫీసులకు కాళ్లు అరిగేలా తిరుగుతూనే ఉన్నారు. ఈ విషయంపై పెరవలి సిడిపిఓ ఆశ రోహిణిని నవంబర్ 10వ తేదీ సోమవారం మేజర్ న్యూస్ వివరణ అడగగా కొత్త బాలిక సంరక్షణ పథకం లబ్ధిదారులు ఆఫీస్కు వస్తున్నారని దీనిపై తాము ఉన్నతాధికారులకు నివేదించాము అన్నారు. జారీ చేసిన పత్రాల లో ఎల్ఐసి పేరు ఉండటంతో లబ్ధిదారులు ఎక్కడికి వెళ్లాలో తెలియక ఎల్ఐసి ఆఫీసుల చుట్టూ తిరిగి చివర్లో తమ వద్దకు వస్తున్నారని ఆమె అన్నారు. 2005వ సంవత్సరం కు ముందు ఉన్న పథకం బాలిక సంరక్షణ పథకం 2005వ సంవత్సరం ఏప్రిల్ 1వ తేదీ తర్వాత వచ్చింది బాలిక సంరక్షణ బీమా పథకం అని ఈ రెండింటి విషయంపై చాలామంది తల్లులకు సరైన వివరణ లేక వారు ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని ఆమె అన్నారు. 2005 సంవత్సరానికి ముందు ఉన్న బాలిక సంరక్షణ పథకం 11లో బాండ్ మెచ్యూరిటీ అయిన వారందరికీ కూడా తాము తాము సంతకాలు చేసి ఇస్తున్నామని వారికి సంబంధించిన బ్యాంకు ఖాతాలో నగదు జమ అవుతుందని ఆమె అన్నారు. బాండు గడువు తీరిన వారు స్థానిక వీఆర్వో వద్దకు వెళ్లి 18 సంవత్సరాలు నిండినట్లుగా ఆ గ్రామంలో నివసిస్తున్నట్లుగా స్థానికులు అని చదువుతు న్నారా లేదా వివాహం జరిగిందా అని తగిన ప్రూఫ్ లు పట్టుకుని వారికి సంబంధించిన ఎస్ఎస్సి మార్క్ లిస్ట్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, జిరాక్స్ పట్టుకొని వచ్చి తమకు ఇస్తే తాము సంబంధిత ఖాతాల్లో నగదు జమ చేయిస్తామని ఆమె అన్నారు. లబ్ధిదారులు అయిన అమ్మాయిలు 10వ తరగతి కచ్చితంగా పాస్ అవ్వాలని నిబంధన ఉందని అన్నారు. ఈ విధంగా ప్రతి వారం ఐదు లేక ఆరుగురు తమ వద్దకు వస్తున్నారని పెరవలి ఐసిడిఎస్ కార్యాలయం నుండి ఈ విధంగా సుమారు 300 మంది వరకు గడువు తీరిన బాండ్లు పట్టుకొచ్చిన వారందరికి నగదు అందింది అని ఆమె అన్నారు. 2005 సంవత్సరంలో వచ్చిన బాలికా సంరక్షణ బీమా పథకం మాత్రం ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉందని వాటికి సంబంధించిన నిధులు మంజూరు కాలేదని ప్రభుత్వ నిధులు మంజూరైన వెంటనే వాటికి నగదు మంజూరు చేయగలమని సిడిపిఓ ఆశ రోహిణి అన్నారు.

# అంతరిక్ష యాత్రకు ఎంపికైన కైవల్యరెడ్డికి కలెక్టర్ కీర్తి చేకూరి అభినందనలు



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** నిడదవోలుకు చెందిన కైవల్య రెడ్డి అమెరికాలోని ఫ్లోరిడాకు చెందిన టైటాన్స్ స్పేస్ ఇండస్ట్రీస్ సంస్థ 2029లో చేపట్టబోయే అంతరిక్ష యాత్రలో ఆస్ట్రోనాట్ అభ్యర్థిగా ఎంపికైన సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అభినందనలు తెలిపారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆస్ట్రోనాట్ అభ్యర్థి కైవల్య రెడ్డి మర్యాద పూర్వకంగా కలెక్టర్ కీర్తి చేకూరిని కలిసారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, కైవల్య రెడ్డి సాధన తూర్పు గోదావరి జిల్లా మాత్రమే కాకుండా రాష్ట్రానికే గర్వకారణమని అన్నారు. అంతరిక్ష రంగంలో మహిళగా అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడం అభినందనీయమని పేర్కొన్నారు. కైవల్య రెడ్డి భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ కలెక్టర్ కీర్తి చేకూరి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా కలెక్టర్ కైవల్య తల్లిదండ్రుల, గురువుల ప్రోత్సాహం,కృషి ప్రత్యేకంగా ప్రశంసించారు.

# పదోతరగతి పరిక్షా సెంటర్లను పరిశీలించిన జిల్లా సహాయ కమిషనర్ శశి కుమార్

- పకడ్బందీగా పది పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు






**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** వచ్చే మార్చిలో నిర్వహించనున్నపదో తరగతి పరీక్షలు పక డ్బందీగా నిర్వహిం చేందుకు అన్ని ఏర్పా ట్లు చేస్తున్నామని జిల్లా సహాయ కమిషనర్ (పరీక్షలు) శశికుమార్ అన్నారు. పరీక్ష నిర్వహణ సెంటర్లైన రాజ వొమ్మంగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాల,సింగంపల్లి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలు,రాజవొమ్మంగి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల జడ్డంగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలిక ఉన్నత పాఠశాల లను సోమవారం ఆయన సందర్శించారు. పది పరీక్షలు నిర్వహించే తరగతి గదులు తదితర సౌక ర్యాలు పరిశీలించారు. పరీక్షలకు ఇంకా నాలుగు నెలల గడువు ఉందని, విద్యార్థులను ఇప్ప టినుంచే సంసిద్ధం చేయాలన్నారు. అన్ని పాఠ్యాంశా లపై విద్యార్థులు పట్టు సాధించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని, రోజూ ప్రత్యేక తరగతులు నిర్వ హించాలని ఎకడమిక్ మోనిటరింగ్ చేయడం జరిగింది. పదో తరగతి సిలబస్ పై ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు సలహా సూచనలు ఇవ్వడం జరిగింది, సిడి గ్రేడ్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలియజేశారు. కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ విజయ రామరాజు, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,,ప్రభుత్వ పరీక్షల సంచాలకులు శ్రీనివాసులు రెడ్డి ఆదేశాల మేరకు, రాబోయే ఎస్ఎస్సి మార్చి 2026 పబ్లిక్ పరీక్షలు అత్యంత పకడ్బందీగా, పరీక్షలు వ్రాయబోయే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందీ లేని విధంగా నిర్వహించు లక్ష్యంగా, అసిస్టెంట్ కమిషనర్ స్కూల్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ శశి కుమార్ తదితరులు 10 వ తరగతి పరీక్షా కేంద్రాలు పరిశీలించుట జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ కమీషనర్ (పరీక్షలు) ఆర్ ర్.శశి కుమార్,- ఎంఈఓ 2 సూరయ్య రెడ్డి, ప్రధానోపాధ్యాయులు అరుమిల్లి ఆదిలక్ష్మి, పి సుబ్రహ్మణ్యేశ్వరి, రాంబాబు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఉచిత అన్నదానం



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక కాకినాడ రోడ్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద సోమవారం ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ప్రతి సోమవారం జరుగుతుంది. ఈ అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక సహాయం కిర్లంపూడి మండలం శృంగరాయుని పాలెం గ్రామానికి చెందిన స్వర్గీయబొజ్జపు మాధవరావు జ్ఞాపకార్థం వారి కుమారుడు బొజ్జపు శ్రీనివాస్ ఆర్థిక సహాయంతో నిర్వహించారు. ఉచిత అన్న క్యాంటీన్ కు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై అన్న క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చేందుకే టిడిపి ఆవిర్భవించిందని 44 సంవత్సరాలుగా ప్రజలకు అన్ని విధాల అండగా ఉందని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో నాలుగున్నర సంవత్సరాలుగా ఉచిత అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని జగ్గంపేటలో ప్రభుత్వ అన్న క్యాంటీన్ భవనం పూర్తయిందని తొందరలోనే అన్నా క్యాంటీన్ ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్య దర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, రాష్ట్ర ఆర్యవైశ్య కొత్త కొండబాబు, భూపాలపట్నం ప్రసాద్, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, సర్పంచ్ పట్టు చంటిబాబు, ఎంపీటీసీ గారగా గోవిందు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గోడే బాల, మాజీ ఎంపీటీసీ బొజ్జపు నాగేశ్వరరావు, రాయి సాయి, పీలా మహేష్, బద్ది సురేష్, దాపర్తి సీతారామయ్య, య ల్లమిల్లి సీఎం, కోడూరి రమేష్, మారిశెట్టి గంగ, ఎండి కాజా, మాజీ ఎంపీటీసీ అల్లుమల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నూతన జోనల్ నాయకులకు అభినందనలు తెలియజేసిన తణుకు ఎల్ఐసి ఏఓఐ




**పెరవలి,మేజర్‌న్యూస్ :** ఎల్ఐసి జోనల్ జనరల్ సెక్రెటరీగా తణుకు బ్రాంచ్ కి చెందిన పి ఎల్ నరసింహారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని అదేవిధంగా తణుకు బ్రాంచ్ గౌరవ అధ్యక్షులు సత్తి పాండురంగా రెడ్డి జోనల్ కౌన్సిల్ మెంబర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు తణుకు ఎల్ఐసి ఏఓఐ కార్యవర్గ సభ్యులు వారి ఇరువురిని అభినందించి సత్కరించారు. దేశ ప్రజల కష్టార్జి తంతో నిర్మితమైన ఎల్ఐసి సంస్థ పరిరక్షణకు నిబద్ధతగల సైనికులగా పనిచేస్తున్న ఎల్ఐసి ఏవోఐ కార్యవర్గానికి ఖమ్మంలో జరిగిన సౌత్ సెంట్రల్ జోన్ ఎల్ఐసి ఏవోఐ 6 వ మహాసభలలో ఏకగ్రీవంగా ఎన్నికైన కమిటీ సభ్యులందరకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు. జాతీయ స్థాయిలో ఎల్ఐసి పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న ఏఓఐ కార్యవర్గానికి ఎన్నికై సేవలు అందించడం సామాన్య విషయం కాదని వారి వృత్తిని కుటుంబాలను త్యాగం చేసి ఏజెంట్ల సంక్షేమానికి కృషి చేస్తున్న ఏవోఐ నాయకులు అందర్నీ పేరుపేరునా అభినందించారు. నవంబర్ 10వ తేదీ సోమవారం తణుకు ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయంలో సమావేశమైన సభ్యులు తమ బ్రాంచ్ నుండి జోనల్ లీడర్స్ గా ఎదిగిన పిఎల్ నరసింహారావును, సత్తి పాండురంగా రెడ్డిని ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో తణుకు బ్రాంచ్ ఎల్ఐసి ఏవోఐ గౌరవ సలహాదారు సలాది ఉదయభాస్కరరావు, అధ్యక్షుడు బొలిశెట్టి రామనాథ్, కార్యదర్శి మడిచర్ల రవి రామకృష్ణ, ట్రెజరర్ నార్కెటమిల్లి ప్రసాద్, ఉపాధ్యక్షులు చక్కా గోపాలకృష్ణ, పోలిశెట్టి శ్రీనివాస్ తో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు మహిళా సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎం.ఎస్.ఎన్ చారిటీస్ అభివృద్ధికి కృషి చేస్తా

– వనమాడి వెంకటేశ్వరరావు



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఎం.ఎస్.ఎన్. చారిటీస్ అభివృద్ధి కోసం ప్రతి విధంగానూ కృషి చేస్తాను, ఈ సంస్థ విద్య, సేవ, సాంస్కృతిక విలువలకు ప్రతీకగా నిలుస్తోంది అనికాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) పేర్కొన్నారు.సోమవారం ఎం.ఎస్.ఎన్. చారిటీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో 1986 బ్యాచ్ పూర్వ విద్యార్థి ఎస్. పాల్ అలెగ్జాండర్ మరియు సుజాత దంపతులు కంప్యూటర్లు, గ్రీన్ బోర్డులు, డిగ్రీ కళాశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు బహూకరి ంచారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, మహాదాత మల్లాది సత్యం లింగం నాయకర్ సేవలు అందరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. అలాగే జగన్నాథపురం మినీ స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి విద్యార్థి ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నరు. ఈ సందర్భంగా అంతర్జాతీయ హాకీ క్రీడాకారుడు, పాఠశాల పూర్వ విద్యార్థి దాసరి మురళి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలి అన్నారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఎస్. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, పాఠశాల క్రీడామైదానాన్ని అభివృద్ధి చేయడంలో సహకరిస్తున్న వనమాడి వెంకటేశ్వరరావుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.ఎన్. చారిటీస్ ధర్మకర్తల మండలి సభ్యులు పి.శ్రీదుర్గ ప్రసాద్, ఎన్.సత్య సాయి, ఎం.చిన్ని, పి.లక్ష్మ ప్రశన్న, ఎం.దుర్గాప్రసాద్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి.ఉషారాణి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.రాజశేఖర్, యాజమాన్య కమిటీ చైర్మన్ జి.సాయినంద్ కుమార్, వైస్ చైర్మన్ కె.లావణ్య, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి

– తిరుమలరెడ్డి సేవలో అభినందనీయం



**అనపర్తి, మేజర్ న్యూస్ :** కుతుకులూరు గ్రామంలో అదే గ్రామానికి చెందిన పులగం తిరుమల తిరుపతి వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సోమవారం అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. తిరుమలరెడ్డి వారి తండ్రి పులగం సూ రెడ్డి జ్ఞాపకార్థం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ మెగా వైద్య శిబిరంలో ఎల్వి ప్రసాద్ సంస్థ నుండి కంటి వైద్యులు, మండపేట బిక్కిన నర్సింగ్ హోమ్ నుండి జనరల్ సర్జన్ వైద్యులు, డాక్టర్ నల్లమిల్లి సనాతన గైనకాలజిస్ట్ వైద్యులు, మండపేటకు చెందిన డెంటల్ వైద్యులు ఈ వైద్య శిబిరంలో పాల్గొని ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు, ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ తిరుమలరెడ్డి తన తండ్రి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, తిరుమలరెడ్డి సేవలు అభినందనీయమని అన్నారు . ఈ శిబిరంలో కంటి పరీక్షలు, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు, ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ వైద్య శిబిరంలో కుతుకులూరు పరిసర గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య సేవలు పొందారు.

# సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్

ఎస్‌విజి స్కూల్ ఆకస్మిక తనిఖీ

**పెనుమంట్ర, మేజర్ న్యూస్:** జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పి. శ్యామసుందర్ సోమవారం మధ్యాహ్నం పెనుమంట్ర మండలం లోని శ్రీ వేణుగోపాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా పాఠశాలలో సమ్మేటివ్ పరీక్షల జరుగుతున్న తీరును పరిశీలించారు. స్కూలుకు సంబంధించిన అన్ని రిజిస్టర్లు, రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి పాఠశాలకు పీఎం శ్రీ పథకం కింద వస్తున్న నిధులను సక్రమంగా, సకాలంలో మార్గదర్శకాలకు అనుగుణంగా ఖర్చు చేయాలని సూచించారు. స్కూల్లో అమలు చేస్తున్న స్కౌట్స్ అండ్ గైడ్స్‌కు సంబంధించిన నేమ్ బోర్డును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం 10వ తరగతి పరీక్షకు సంబంధించి టీచర్లకు పలు కీలక సూచనలు చేశారు. ఆయనతోపాటు అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్, మండల విద్యాశాఖ అధికారి 2 ఉంగరాల నాగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కట్ట మధుసూదన్ రావు, ఎంఆర్‌సి అకౌంటెంట్ రాధాకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు వెంకట నరేంద్ర, త్రివేణి, నరసింహారెడ్డి, సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

– పిఠాపురం నియోజకవర్గ వైఎస్‌ఆర్‌సిపి ఇన్చార్జి వంగా గీత విశ్వనాథ్

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడం తగదని పిఠాపురం నియోజకవర్గ వైఎస్‌ఆర్‌సిపి ఇన్చార్జి మాజీ ఎంపీ వంగా గీత విశ్వనాథ్ అన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేసే తీరుకు నిరసనగా... వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా పిఠాపురం స్థానిక 12, 13 వార్డులలో కార్యక్రమం నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా వంగా గీతా విశ్వనాథ్ మాట్లాడుతూ... డాక్టర్ కావాలన్నది పేద విద్యార్థుల కలని, అటువంటి కలను నిజం చేసేందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలను రాష్ట్రానికి తీసుకువచ్చారని, అందులో ఐదు కాలేజీలను ప్రారంభించడం జరిగిందన్నారు. పేద విద్యార్థులు డాక్టర్ కావాలన్న కలను నిజం చేసే మెడికల్ కాలేజీలను పిపిపి పద్ధతిలో ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు అడుగులు వేయడం సరైన పద్ధతి కాదన్నారు. కూటమి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గండేపల్లి రామారావు (బాబి), పార్టీ పట్టణ అధ్యక్షులు రావుల




మాధవరావు, కౌన్సిలర్లు తలిశెట్టి వెంకటేశ్వరరావు, సోమ రౌతు లలిత, బొజ్జ రామయ్య, బోను దేవా, పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు వర్ధినీడి సుజాత, నాయకులు కొత్తెం దత్తుడు, వజ్రపు వీరేష్, ముమ్మిడి శ్రీనివాస్, ఆలీ, మొహిద్దిన్, ఖండవిల్లి చిన్న లోవరాజు, బుక్కా సత్తిబాబు మరియు వైఎస్‌ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే పిజిఆర్ఎస్ లక్ష్యం



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే పి జి ఆర్ ఎస్ లక్ష్యం అని పాడా ఏపిడి వసంత మాధవి అన్నారు. పిఠాపురం ఏరియా డవలప్మెంట్ అథారిటీ (పాడా) కార్యాలయంలో పాడా పిడి ఏ చైత్రవర్షిణి ఆధ్వర్య ంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో పాడా ఏపీడీ పి.వసంత మాధవి పాల్గొని, పిఠాపురం పరిసర ప్రాంతాల ప్రజలు నుంచి వివిధ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వివిధ అంశాలపై 34 అర్జీలు అందాయన్నారు. ఇందులో రెవెన్యూ-10, మునిసిపాలిటీ-14, పోలీస్ శాఖ-3,ఇతరములు-9, మరియు ఆఫ్లైన్ అప్లికేషన్స్-2 వచ్చాయని తెలిపారు. ఈ అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. అర్జీదార్లు వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం నియోజకవర్గ మూడు మండలాల ఎంపీడీఓలు మరియు తహసీల్దార్లు, మునిసిపల్ కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

– డాక్టర్ విజయబాబు



**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం సభ్యుడు పెచ్చేటి కృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని, స్థానిక శ్రీ స్వామి దయానంద సేవాశ్రమం ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం డాక్టర్ ఎస్. విజయ బాబు ఆధ్వర్యంలో సోమవారం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ విజయబాబు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. జీవవైవిధ్య సమతుల్యతకు చెట్లు కీలకమని విద్యార్థులు చిన్నప్పటినుంచే పర్యావరణ ప్రేమను అలవర్చుకోవాలని సూచించారు. సమాజ సేవలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న పెచ్చేటి కృష్ణను సంఘ సభ్యులు అభినందించారు. అలాగే ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న రాజమండ్రి వాస్తవ్యులు లోకనాథ్ వీరేంద్ర, కుర్రి రామచంద్ర రావు ఆశ్రమం పిల్లలకు వస్త్రాలు అందజేశారు. కార్యక్రమంలో డొక్కా సీతమ్మ సేవా సమితి సభ్యులు ఆశ్రమ విద్యార్థులకు నిత్యావసర వస్తువులు, పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనుసూరి నాగేశ్వరరావు, గోళ్ళ నాగేశ్వరరావు, డి. సూర్యనారాయణ, రౌతు సహదేవుడు, బొప్పన వీరబాబు, డొక్కా సీతమ్మ సేవాసమితి అధ్యక్షుడు కుర్ర గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# నన్నయ వీసీని కలిసిన ఎస్టీ కమిషన్ మెంబర్



**రాజానగరం,మేజర్‌న్యూస్ :** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం విసి ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ ని ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ నెంబర్ పి.వెంకటప్ప మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం విశ్వ విద్యాలయంలో వీసీని కలిసిన వెంకటప్ప గిరిజన భాషాభివృద్ధికి విసి ప్రసన్న శ్రీ చేసిన కృషిని ప్రశంసించి సన్మానించి అభినందనలు తెలిపారు. విశ్వవిద్యాలయంలో ఇటీవల చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వీసీ తెలియజేశారు. విశ్వవిద్యాలయ అభివృద్ధిలో ఎస్టీ కమిషన్ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని వెంకటప్ప పేర్కొన్నారు. త్వరలో విశ్వవిద్యాలయంలో గిరిజనాభివృద్ధి భాష సంస్కృతికి సంబంధించిన పలు కార్యక్రమాలు చేపట్టవచ్చునని చర్చించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.విజయనిర్మల, టిఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు అక్కులప్ప నాయక్, టీఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రాగిరి చంద్రప్ప, టి ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూడవత్ విష్ణు నాయక్, టీఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీంద్ర నాయక్, బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం





- రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు
- ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్

**రామచంద్రపురం/ద్రాక్షారామ, మేజర్ న్యూస్ :** దేశానికి అన్నం పెట్టే అన్నదాతలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు ముందు ఉంటుందని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. సోమవారం ద్రాక్షారామంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. దీనికిగాను రామచంద్రపురం నియోజ వర్గంలో 62 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. వీటిలో రామచంద్రపురం మండలంలో 21, కె.గంగవరం మండలంలో 19, కాజులూరు మండలంలో 22 ఉన్నాయన్నారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తూనే పంటకు తగ్గ గిట్టుబాటు ధర కల్పిస్తున్నామని వెల్లడించారు. ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్ మాట్లాడుతూ 2025-26 ఖరీఫ్ కు సంబంధించి నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు సేకరణ లక్ష్యంగా రైతు సేవా కేంద్రాలు కృషి చేస్తాయన్నారు. ఏ గ్రేడ్ రకానికి క్వింటాల్‌కు రూ.2,389లు; సాధారణ రకానికి రూ.2,369లుగా ప్రభుత్వం ధర నిర్ణయించిందన్నారు. రైతులకు ఇతరత్రా ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్ 83094 32487, 94416 92275 నెంబర్ల కు, టోల్ ఫ్రీ నెంబర్ 1967 నెంబర్లకు ఫిర్యాదు చేయవచ్చును అన్నారు. జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ దళారులను, మధ్యవర్తులను నమ్మకుండా నేరుగా రైతు సేవ కేంద్రాల్లో అమ్మకాలు చేసుకోవాలని రైతులకు సూచించారు. అన్నదాతలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, మరిన్ని వివరాల కోసం రైతు సేవ కేంద్రంలో సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడిఎ బి.నాగ కుమార్, ఏఈ మణిదీప్, ఏఎంసీ వైస్ చైర్మన్ దడాల నాగార్జున, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పెంకే అన్నపూర్ణ, ద్రాక్షారామం పిఏసిఎస్ అధ్యక్షులు ముప్పనపల్లి గణేష్, ద్రాక్షారామం సర్పంచ్ కొత్తపల్లి అరుణ, టిడిపి రూరల్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి శీను బాబు, ఏఎంసీ డైరెక్టర్లు, కూటమి పార్టీ నాయకులు పెంకే సాంబశివరావు, సంపత్ సత్యనారాయణ, వాసంశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు. తొలుత రైతుల సౌకర్యార్థం ముద్రించిన కరపత్రాలను వాసంశెట్టి సత్యం, అధికారుల చేతుల మీదుగా విడుదల చేశారు.

# ఆదిత్య యూనివర్సిటీలో ఇన్ఫోసిస్ కంపెనీ ఆఫ్ క్యాంపస్ ఇంటర్వ్యూలు



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ వారి సౌజన్యంతో ఆదిత్య యూనివర్సిటీలో ప్రముఖ మల్టీ నేషనల్ సంస్థ ఇన్ఫోసిస్ కంపెనీ వారు నిర్వహించిన ఆఫ్ క్యాంపస్ ఆన్లైన్ పరీక్షలకు మొదటి రోజున తూర్పు(13), పశ్చిమ గోదావరి(8) మరియు విశాఖపట్నం జిల్లా(1)లో గల మొత్తం 22 ఇంజనీరింగ్ కళాశాల నుంచి 2165 విద్యార్థులు హాజరైనట్లు యూనివర్సిటీ డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఉదయం 8-30 నుండి 11-00 వరకు ఒక సెషన్ 11-30 నుండి 2-00 వరకు రెండవ సెషన్‌లలో పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ ప్రతినిధి డా. డి. శ్రీనివాస్, ఇన్ఫోసిస్ కంపెనీ హెచ్. ఆర్. మోహిత్, ఆదిత్య ప్లేసెమెంట్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు. వివిధ కళాశాలల నుండి వచ్చిన విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆదిత్య యాజమాన్యం అన్ని రకాల సౌకర్యాలు సమకూర్చింది.

# ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం కార్యక్రమాల్లో భాగంగా మూడవ రోజు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ జాతీయ సేవా పథకం విభాగం ఆదేశాల మేరకు గ్రామాలలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం వారు వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నిర్వహించిన సర్వే ఆధారంగా కరకుదురు గ్రామంలో కంటి సంబంధ సమస్యలు తెలుసుకుని శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి వారిచే ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కరకుదురు గ్రామ పంచాయతీ సర్పంచ్ వి సత్యనారాయణ, గౌరవ అతిథిగా విచ్చేసిన ఎస్ నాగ తిరుపతిరావు (దత్తుడు) ఈ వైద్య శిబిరాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామంలో ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేసి ఈ విధమైన వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. మాజీ సర్పంచ్ దత్తుడు మాట్లాడుతూ తమ గ్రామంలో ప్రత్యేక శిబిరం ఏర్పాటుచేసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి గారికి, శ్రీ కిరణ్ వైద్య బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ వైద్య శిబిరానికి 250 మందికి పైగా గ్రామస్తులు విచ్చేసి వైద్య సేవలను వినియోగించుకున్నారు. వీరిలో చికిత్సకు 15 మందిని ఎంపిక చేయడం జరిగింది.



ఈ వైద్య శిబిరాన్ని శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి ప్రోగ్రాం మేనేజర్స్ పి సత్యనారాయణ, వై శివ గణేష్ పర్యవేక్షించగా, ఆప్తమాలజీ టెక్నీషియన్స్ సయ్యద్ అహ్మద్ ఇస్మాయిల్,పి.అనురాధ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి, స్టేట్ ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ ఎం.సుధాకర్, యూనివర్సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ పి వెంకటేశ్వరరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కే వి ఎస్ లక్ష్మి, బిల్ కలెక్టర్ అప్పలరాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, డి.అశ్విని, సీనియర్ వాలంటీర్ రాహుల్, గ్రామస్తులు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# వన సమారాధనలో పాలుపుచుకున్న "జనసేన" నేతలు



**శంఖవరం,మేజర్‌న్యూస్ :** ఏలేశ్వరం మండలం తిరుమాలి గ్రామంలో కార్తీక మాసం వన సమారాధన కార్యక్రమాన్ని సోమవారం సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఏలేశ్వరం జనసేన పార్టీ అధ్యక్షుడు కోలా వీరబాబు ప్రతీ సంవత్సరం స్థానికంగా వన సమారాధనను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఈ ఏడాది కూడా స్థానికంగా ఉన్న ఏలేరు కాల్వను ఆనుకుని ఉన్న తన పొలాల మధ్య తోటల్లోని ఉసిరి చెట్టుకు పూజలతో ప్రారంభించి వనసమారాధనను నిర్వహించారు. మండలంలోని ప్రజలకు, నియోజకవర్గంలోని జనసేన పార్టీ శ్రేణుల ఆత్మీయ బంధువులకు విందును ఏర్పాటు చేశారు. ఈయన ఆత్మీయ ఆహ్వానాన్ని అందుకున్న ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన పార్టీ పూర్వపు ఇంఛార్జి వరుపుల తమ్మయ్యబాబు, విజయవాడ ప్రాంతీయ డివిజన్ రైల్వే సంప్రదింపుల కమిటీ సభ్యులు గొర్లి నాగేశ్వరరావు, పూర్వపు తూర్పు గోదావరి జిల్లా టెలికాం అద్వయిజరీ కమిటీ సభ్యులు మేకల కృష్ణ, జనసేన కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గం కమిటీ సభ్యులు గౌతు లక్ష్మి, నియోజకవర్గం జనసేన పార్టీ ఐటి కోఆర్డినేటర్ సత్యంశెట్టి రాజేష్, రావూరి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తజన శోభితం వెంకన్న ఆలయం

- వాడపల్లి వెంకన్న క్షేత్రంలో ఆధ్యాత్మిక శోభ
- అన్నదాన పథకానికి విరాళం





**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కార్తీక సోమవారం సందర్భంగా కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వర స్వామివారి ఆలయం భక్తజనంతో శోభిల్లింది. వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పులకించింది. స్వామివారికి ఉదయం మేలుకొలుపు, లక్ష్మి ఐశ్వర్య హోమం, గోపూజ, అష్టోత్తర శతనామావళి, నిత్య కళ్యాణం, బాలభోగం, నివేదన, పవళింపు సేవ తదితర కార్యక్రమాలను కన్నుల పండువుగా నిర్వహించారు. వేలాదిమంది స్వామివారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. ఆలయ పరిసరాలు గోవింద నామస్మరణతో ప్రతిధ్వనించాయి. నిత్య అన్నదాన పథకానికి జె.ఎన్.రోడ్, రాజమండ్రి చెందిన ఎస్.వి.ఎస్. ఆటోమోటివ్స్ ఎల్ఎల్‌పి వారు, డి.శ్రీధర్, పద్మజ దంపతులు, వారి కుటుంబ సభ్యులు రూ.1,40,999లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో వేద ఆశీర్వచనం అందించారు. దాతలకు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు శ్రీ స్వామివారి చిత్రపటం అందజేశారు.

# మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న భక్తులు



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని సోమవారం అనకాపల్లి జిల్లా నర్సీపట్టణం నుండి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నట్లు దేవస్దాన అసిస్టెంటు కమీషనర్ కె.విజయలక్ష్మీ తెలిపారు. ఈకార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, క్రాంతివీర్, వరహాలు, క్రాంతివీర్, లోవ, శివ తదితరులు ఉన్నారు.